# LPCET – 2020

# TELUGU

## Set – I

1. భారతదేశాన్ని ఉత్తర, దక్షిణ భాగాలుగా విభజిస్తున్న పర్వతశ్రేణి

   1) హిమాలయాలు

   2) తూర్పుకనుములు

   3) వింధ్య సాత్పూరా పర్వతాలు

   4) పశ్చిమ కనుములు

2. పులికాట్ సరస్సు ఈ సముద్రంతో సంబంధం కలిగి వుంటుంది.

   1) పసిఫిక్‌మహాసముద్రం

   2) అరేబియా సముద్రం

   3) బంగాళాఖాతం

   4) హిందూమహాసముద్రం

3. పింగళి వెంకయ్య

   1) జాతీయ గీత రచయిత

   2) రాష్ట్ర చిహ్నాల రూపకర్త

   3) రాష్ట్ర గీత రచయిత

   4) జాతీయపతాక రూపకర్త

4. శ్రీకాకుళ ఆంధ్ర మహావిష్ణు దేవాలయం ఈ జిల్లాలో ఉంది

   1) శ్రీకాకుళం

   2) చిత్తూరు

   3) అనంతపురం

   4) కృష్ణా

5. హరిత విప్లవం అనగా

1) అడవుల పెంపకం

2) అధిక దిగుబడినిచ్చే పంటలసాగు

3) రొయ్యల పెంపకం

4) పట్టుపురుగుల పెంపకం

6. రక్తంలో వర్గాలుంటాయి అని కనుగొన్న శాస్త్రవేత్త

1) ఎడ్వర్డ్‌జెన్నర్

2) లాండ్ స్టెయినర్

3) లూయీపాశ్చర్

4) అలెగ్జాండర్ ఫ్లెమింగ్

7. ఫోర్త్ ఎస్టేట్ అని పిలవబడే రంగం

1) వ్యవసాయ రంగం

2) వ్యాపార రంగం

3) వైద్య రంగం

4) పత్రికా రంగం

8. 'రాజశేఖర చరిత్రము" గ్రంథ రచయిత

1) శ్రీరంగం శ్రీనివాసరావు

2) వీరేశలింగం పంతులు

3) రాజరాజ నరేంద్రుడు

4) శ్రీకృష్ణదేవరాయులు

9. 'డ్యూరాండ్ కప్' ఈ క్రీడకు చెందినది.

   1) ఫుట్‌బాల్

   2) క్రికెట్

   3) కబడ్డీ

   4) హాకి

10. నర్మద బచావో ఆందోళన ఏ ఉద్యమంతో వీరు సంబంధం కలిగి ఉన్నారు.

   1) ఇందిరాగాంధీ

   2) అరుంధతిరాయ్

   3) లక్ష్మిసెహగల్

   4) మేథాపాట్కర్

11. PIN కోడ్ అనగా

   1) పోస్టల్ ఇన్ఫర్మేషన్ నంబర్

   2) పోస్టల్ ఇండెక్స్ నంబర్

   3) పోస్టల్ ఐడెంటీ నంబర్

   4) పోస్టల్ ఇన్సూరెన్స్ నంబర్

12. అంతర్జాతీయ న్యాయస్థానం ఈ నగరంలో ఉంది.

   1) హేగ్

   2) అహమ్మదాబాద్

   3) న్యూయార్క్

   4) సిడ్ని

13. వెంపటి చిన సత్యం ఈ రంగంలో ప్రసిద్ధులు

   1) సంగీతం

   2) చిత్రలేఖనం

   3) సాహిత్యం

   4) నాట్యం

14. చంద్రయాన్ – 2 లో ప్రయోగించిన ల్యాండర్ పేరు

   1) లూనార్

   2) విక్రమ్

   3) ప్రజ్ఞాన్

   4) సోనార్

15. 'ఉక్కుమనిషి' అని పిలువబడినవారు.

   1) సుభాస్‌చంద్రబోస్

   2) వల్లబాయిపటేల్

   3) ప్రకాశం పంతులు

   4) రాజగోపాలాచారి

16. సెంట్రల్ విస్టా అనునది

   1) నూతనంగా నిర్మించబోతున్న భారత పార్లమెంట్ భవన సముదాయం

   2) నూతనంగా నిర్మించబోతున్న రైల్వే జోన్ భవన సముదాయం

   3) నూతనంగా నిర్మించబోతున్న అంతరిక్ష పరిశోధన కేంద్రం భవన సముదాయం

   4) నూతనంగా నిర్మించబోతున్న వైద్యశాల భవన సముదాయం

17. అమృత్ పథకం దీనికి చెందినది

1) క్రీడాభివృద్ధి

2) వ్యవసాయాభివృద్ధి

3) పరిశోధనాభివృద్ధి

4) పట్టణాభివృద్ధి

18. 'గెర్సాయిన్' ప్రాంతాన్ని వేసవి రాజధానిగా ప్రకటించిన రాష్ట్రం

1) ఉత్తరాఖండ్

2) ఝార్ఖండ్

3) గోవా

4) అరుణాచలప్రదేశ్

19. 2020 ఏప్రిల్ 1 నుండి బియస్ – 6 వాహనాలు మాత్రమే విక్రయిస్తారు. దీనిలో బియస్ అనగా

1) భారత్ స్టేజ్

2) భారత్ స్టార్ట్

3) భారత్ స్మార్ట్

4) భారత్ స్టైల్

20. ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి రహదారులు నిర్మించడంలో ముందంజలో ఉన్న రాష్ట్రం

1) ఆంధ్రప్రదేశ్

2) తమిళనాడు

3) కేరళ

4) మధ్యప్రదేశ్

## MATHS

21. 0,2,4,6 మరియు 9 అను అంకెలను ఒకసారి మాత్రమే ఉపయోగించి ఏర్పడే ఐదంకెల గరిష్ట మరియు కనిష్ట సంఖ్యల భేదం

    1) 66780

    2) 75951

    3) 76951

    4) 116889

22. 7 యొక్క మొదటి 5 గుణిజాల మొత్తం

    1) 196

    2) 147

    3) 105

    4) 70

23. 27, 36 మరియు 45 ల గ.సా.భా

    1) 9

    2) 18

    3) 27

    4) 540

24. $12-8\div4+3\times2$ ను సూక్ష్మీకరించగా

    1) 6

    2) 7

    3) 16

    4) 20

25. 214.56 లో '5' యొక్క స్థాన విలువ

1) 50

2) 5

3) $\frac{5}{10}$

4) $\frac{5}{100}$

26. చతురస్రం యొక్క భుజాన్ని రెట్టింపు చేసినప్పుడు దాని వైశాల్యంలో మార్పు

1) రెట్టింపు

2) మూడు రెట్లు

3) నాలుగు రెట్లు

4) ఎనిమిది రెట్లు

27. $\frac{1}{2}+\frac{1}{4}+\frac{1}{8}$ ల మొత్తం యొక్క దశాంశ రూపం

1) 87.5

2) 0.875

3) 8.875

4) 0.0875

28. ఒక వ్యాపారి ఒక వస్తువును రూ.900లకు కొని అదే వస్తువును రూ. 1080లకు అమ్మిన అతనికి వచ్చు లాభ శాతం

1) 2%

2) 10%

3) 25%

4) 20%

29. 5 కిలోల గోధుమ ధర రూ. 82.50 అయిన రూ.198లతో కొనగలిగే గోధుమలు (కిలోలలో)

1) 8

2) 10

3) 12

4) 16

30. 4, 16, 36, 64 .... వరుస క్రమంలో తర్వాత వచ్చు సంఖ్య

1) 100

2) 90

3) 84

4) 120

# TELUGU

31. “తమం” అర్థం

    1) చుక్క

    2) చీకటి

    3) తీరిక

    4) పొగడ్త

32. “ఈప్సితం” ఈ పదానికి పర్యాయపదాలు

    1) కోరిక, కాంక్ష

    2) లోకం, మిళిందం

    3) శరీరం, దు:ఖం

    4) కలువ, కల్హారం

33. “కారు” ఈ పదానికి నానార్థాలు

    1) గోడ, పూత

    2) పక్షి, బాణం

    3) నలుపు, అడవి

    4) పాదం, చరణం

34. “అన్నాదులను దొంగిలించేది” అనే వ్యుత్పత్త్యర్థాన్నిచ్చే పదం

    1) హరిణము

    2) పంచాస్యం

    3) పయోధరం

    4) మూషికం

35. “దిగంతము” ఈ పదాన్ని విడదీయగా వచ్చిన రూపం

1) దిక్ + అంతము

2) దిక్కున్ + అంతము

3) దిగన్ + అంతము

4) దిశ + అంతము

36. “కూరగాయలు” ఈ పదంలోని సంధి

1) సరళాదేశసంధి

2) అకారసంధి

3) ద్రుతప్రకృతికసంధి

4) గసడదవాదేశసంధి

37. “కూటాగ్రము” ఈ సమాసపదానికి విగ్రహవాక్యం

1) కూటము, అగ్రమునూ

2) కూటము చేత అగ్రము

3) కూటము యొక్క అగ్రము

4) అగ్రము నందు కూటము

38. “కర కమలములు” ఈ పదంలోని సమాసం

1) విశేషణా పూర్వపద కర్మధారయ

2) ఉపమాన ఉత్తరపద కర్మధారయ

3) విశేషణా ఉత్తరపద కర్మధారయ

4) ఉపమాన పూర్వపద కర్మధారయ

39. "ఆహారం" ఈ పదానికి వికృతి

1) బువ్వ

2) చద్ది

3) ఔగిరం

4) ఓగిరం

40. "ఆదుర్యోధనుడంతమాత్రమును జేయం జాలడోగానిపెం"

ఈ పద్య పాదం ఈ వృత్తానికి చెందినది

1) ఉత్పలమాల

2) చంపకమాల

3) శార్దూలం

4) మత్తేభం

41. సీసపద్యంలో గణాలు

1) 1 సూర్యగణం, 2 ఇంద్రగణాలు, 1చంద్రగణం

2) 6 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు

3) 3 ఇంద్రగణాలు, 2 సూర్యగణాలు

4) 8 ఇంద్రగణాలు, 3 సూర్యగణాలు

42. "జింకలు బిత్తర చూపులు చూస్తూ చెవులు నిగిడ్చి చెంగు చెంగున గెంతుతున్నాయి."
ఈ వాక్యంలోని అలంకారం

1) స్వభావోక్తి

2) ఉత్ప్రేక్ష

3) రూపక

4) ఉపమా

43. “అర్థ భేదంతో హల్లుల జంట వెంటవెంటనే రావడం”

1) వృత్త్యనుప్రాసలంకారం

2) ఛేకానుప్రాసాలంకారం

3) లాటానుప్రాసాలంకారం

4) అంత్యానుప్రాసాలంకారం

44. “ప్రజలు శాంతిని కోరుతున్నారు”. ఈ వాక్యానికి కర్మణి వాక్యం

1) ప్రజలు శాంతిని కోరడంలేదు.

2) ప్రజలచే శాంతి కోరబడుచున్నది.

3) శాంతిచే ప్రజలు కోరబడుచున్నారు.

4) శాంతిని ప్రజలు కోరుచున్నారు.

45. క్త్వార్థం అనగా

1) భవిష్యత్‌కాల అసమాపకక్రియ

2) వర్తమానకాల అసమాపకక్రియ

3) భూతకాల అసమాపకక్రియ

4) భవిష్యత్‌కాల సమాపకక్రియ

46. “నేనురాను.” అని నరేశ్ రఘుతో అన్నాడు. ఈ వాక్యానికి పరోక్ష కథనం గుర్తించండి.

1) నువ్వురావొద్దని నరేష్ రఘు తో అన్నాడు.

2) నేనురానని రఘు నరేశ్ తో అన్నాడు.

3) తానురాను అని రఘు నరేశ్ తో అన్నాడు.

4) తానురానని నరేశ్ రఘుతో అన్నాడు.

47. “వెన్నెల చాలా అందంగా, గంభీరంగా, సమున్నతంగా విస్తరించింది”. ఈ వాక్యం

1) సామాన్యవాక్యం

2) సంయుక్తవాక్యం

3) సంశ్లిష్టవాక్యం

4) వ్యతిరేకార్థకవాక్యం

48. “దయచేసి నన్ను కాపాడు” అనేది

1) నిషేధార్థకవాక్యం

2) విధ్యర్థకం

3) ప్రార్థనార్థకం

4) అనుమత్యర్థకం

49. “వ్యర్థం, నిష్ఫలం” అనే అర్థాన్నిచ్చే జాతీయం

1) అరణ్యరోదనం

2) సుగ్రీవాజ్ఞ

3) కబంధహస్తాలు

4) గజ్జె కట్టడం

50. “శ్రమలు” – ఈ పదం

1) భగణం

2) జగణం

3) సగణం

4) నగణం

51. పేదాది శబ్దాలకు "ఆలు" శబ్దంపరమైతే వచ్చుసంధి.

1) టుగాగమ సంధి

2) నుగాగమ సంధి

3) ద్రుతప్రకృతికసంధి

4) రుగాగమసంధి

52. "నందుడతనికి తన ప్రయాణ కారణం తెలియజేశాడు". ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం.

1) నందుడతనికి తన ప్రయాణకారణం తెలియజేస్తాడు.

2) నందుడతనికి తన ప్రయాణకారణం తెలియజేయడు.

3) నందుడతనికి తన ప్రయాణకారణం తెలియజేయలేదు.

4) నందుడతనికి తన ప్రయాణకారణం తెలియజేస్తున్నాడు.

53. "ఆత్మకథ" ప్రక్రియకు మరోపేరు

1) జీవితచరిత్ర

2) స్వీయచరిత్ర

3) సంకనవ్యాసం

4) అనుభవాలు

54. గ్రంథాన్ని గాని, గ్రంథనేపథ్యాన్నిగాని పరిచయం చేస్తూరాసే వాక్యాలు

1) పీఠిక

2) ప్రసంగవ్యాసం

3) యాత్రాచరిత్ర

4) ఈహామృగము

55. "శ్రీమంత్ చొక్కా మల్లెపూవులా తెల్లగా ఉంది" ఈ వాక్యంలో అలంకారం

1) ఉపమాలంకారం

2) అర్థాంతరన్యాసాలంకారం

3) దీపకాలంకారం

4) దృష్టాంతాలంకారం

56. "శరత్ + చంద్రికలు" – ఈ రెండు కలవగా వచ్చే సంధిపదం

1) శరస్చంద్రికలు

2) శరత:చంద్రికలు

3) శరష్చంద్రికలు

4) శరచ్చంద్రికలు

57. కింది వాటిలో చేదర్థకాలు గుర్తించండి.

1) తిని, వెళ్ళి

2) తింటూ, వెళ్తూ

3) చేస్తే, వెళ్తే

4) తిన్నా, వెళ్ళినా

58. కింది వాటిలో సప్తమీ తత్పురుష సమాస పదాన్ని గుర్తించండి.

1) దొంగభయం

2) దేశభక్తి

3) గుణహీనుడు

4) సూర్యచంద్రులు

59. “తలదాచుకొను” – ఈ జాతీయానికి అర్థం

1) తలను దాచుకోవడం

2) శిథిల మవ్వు

3) ఆశ్రయంపొందు

4) తలను ఖండించు

60. ఉత్పలమాల వృత్తానికి గణాలు

1) రసజజభర

2) సభరనమయవ

3) నజభజజజర

4) భరనభభరవ

## LITERATURE

61. “అక్షర రమ్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం”. వీరి కవిత్వ లక్షణాలు

1) నన్నయ

2) తిక్కన

3) ఎర్రన

4) సోమన

62. “నరకంలో హరిశ్చంద్రుడు” అనే నాటకాన్ని రచించినది.

1) నార్ల గోపీచంద్

2) నార్ల శ్రీనివాసరావు

3) నార్ల వెంకటేశ్వరరావు

4) నార్ల సుబ్బారావు.

63. “మానవుడే నా సందేశం – మనుష్యుడే నా సంగీతం” అని ఎలుగెత్తి చాటిన యుగకర్త.

1) దేవరకొండ బాలగంగాధరతిలక్

2) శ్రీరంగం శ్రీనివాసరావు

3) పట్టాభి

4) చెరబండరాజు

64. “సరస సాహిత్య విచక్షణుడు” అను బిరుదు గల కవి

1) సింగన

2) గంగన

3) మారన

4) గౌరన

65. డా॥ సి. నారాయణరెడ్డి రచించిన ఈ గ్రంథానికి "జ్ఞానపీఠ్ అవార్డు" లభించింది.

1) ఆధునికాంధ్రకవిత్వం సంప్రదాయాలు – ప్రయోగాలు

2) నాగార్జునసాగరం

3) మధ్యతరగతి మందహాసం

4) విశ్వంభర

66. "కూలీ నుండి కళాప్రపూర్ణ వరకు" రచించిన ఎస్.టి. జ్ఞానానందకవి పూర్తిపేరు.

1) సుంకర తన్మయి జ్ఞానానందకవి

2) సంకాబత్తుల తరంగ జ్ఞానానందకవి

3) సురగాలి తిమోతి జ్ఞానానందకవి

4) సంహార తిమిర జ్ఞానానందకవి

67. "కొండలు పగలేసినం – బండలనూ పిండినం
మానెత్తురు కంకరగా – ప్రాజెక్టులు కట్టినం".
శ్రమదోపిడిని నిలువుటద్దంలో చూపిన ఈపాట రచయిత

1) చెరబండరాజు

2) నగ్నముని

3) గద్దర్

4) కె.వి.రమణారెడ్డి

68. తెలుగులో మొట్టమొదటి కథానిక

1) గాలివాన

2) దిద్దుబాటు

3) పెద్దమేడ

4) రాగమాలిక

69. 'గులాబీ అత్తరు' గుబాళింపులు వీరివి

1) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

2) మల్లాది రామకృష్ణశాస్త్రి

3) వేలూరి శివరామశాస్త్రి

4) కందుకూరి వీరేశలింగం

70. "తెలుగు కథానిక – స్వరూప స్వభావాలు" అనే సిద్ధాంత గ్రంథమును రచించినది.

1) వేల్చేరు నారాయణరావు

2) పోరంకి దక్షిణామూర్తి

3) అక్కిరాజు రమాపతిరావు

4) బిరుదురాజు రామరాజు

71. తిక్కన మహాభారతంలో అనువదించిన పర్వాలు

1) ఆది, సభాపర్వాలు

2) అరణ్యపర్వ శేషం నుండి శాంతి పర్వం వరకు

3) విరాట పర్వం నుండి స్వర్గారోహణ పర్వం వరకు

4) భీష్మపర్వం నుండి మహాప్రస్థాన పర్వం వరకు

72. "జంఘాలశాస్త్రి" పాత్ర సృష్టికర్త

1) చిలకమర్తి లక్ష్మీనరసింహం

2) చాగంటి కృష్ణమూర్తి

3) అంతటి లక్ష్మీ నరసింహం

4) పానుగంటి లక్ష్మీ నరసింహం

73. "సరస్వతీపుత్ర" వీరిబిరుదు

1) పుట్టపర్తి నారాయణాచార్యులు

2) వైఖానసం నారాయణాచార్యులు

3) దాశరధి రంగాచార్యులు

4) దాశరధి కృష్ణమాచార్యులు

74. ఎపీజె అబ్దుల్ కలాం జీవితచరిత్రను "ఒకవిజేత ఆత్మకథ" పేరుతో అనువదించినది.

1) వాసిరెడ్డి నవీన్

2) డా॥ డి. చంద్రశేఖరరావు

3) వాద్రేవు చినవీరభద్రుడు

4) రాచపాళెం చంద్రశేఖరరెడ్డి

75. "భూషణవికాస! శ్రీధర్మపురనివాస!
దుష్టసంహార! నరసింహ! దురితదూర!" అనే మకుటం గల శతకం

1) ఆంధ్రనాయకశతకం

2) శ్రీనరసింహాశతకం

3) హంసలదీవి వేణుగోపాలశతకం

4) కాళహస్తీశ్వరశతకం

76. లీలావతి కలం పేరు గల కవయిత్రి

1) లల్లాదేవి

2) ముప్పాళ్ళ రంగనాయకమ్మ

3) కొండేపూడి నిర్మల

4) కనుపర్తి వరలక్ష్మమ్మ

77. "ప్రల్లదమాడి పెద్దలకు బాధ మొనర్చునతండు, తండ్రికి
దల్లికి మాఱు పల్కెడు నతండును" ...... వంటి సూక్తులను భోజ రాజీయంలో పలికిన జంతువు.

1) పులి

2) గోవు

3) లేడి

4) సింహము

78. "ధ్యానం, స్వేచ్ఛ" అను గ్రంథాలను రాసిన ప్రముఖ తత్త్వవేత్త

1) జిడ్డుకృష్ణమూర్తి

2) సర్వేపల్లిరాధాకృష్ణన్

3) రవీంద్రనాథ్ ఠాగూర్

4) యశ్‌పాల్‌శర్మ

79. వీరి పుట్టిన రోజును మనం 'తెలుగుభాషాదినోత్సవం'గా జరుపుకుంటాం.

1) శ్రీరంగం శ్రీనివాసరావు

2) గురజాడ అప్పారావు

3) కందుకూరి వీరేశలింగం

4) గిడుగు వేంకటరామమూర్తి

80. "సైనికా, నీవు భారతక్ష్మాత లాత్మ
గౌరవ పవిత్రమూర్తి! శూరమణివి"

1) సైనికుడు

2) శాస్త్రవేత్త

3) రైతు

4) కూలి

81. కింది వాటిలో ప్రముఖ స్త్రీ వాద రచయిత్రి “సావిత్రి” గారి రచన

1) బందిపోట్లు

2) దోపిడీ దొంగలు

3) లేబర్ రూమ్

4) మంకెనపువ్వు

82. ద్రవిడ భాషల తీరు తెన్నుల గురించి తులనాత్మకంగా పరిశీలించి. తెలుగులో మొదటి వృత్తిపదకోశాన్ని తయారు చేసినవారు

1) చేకూరి రామారావు

2) కె.కె. రంగనాధాచార్యులు

3) బూదరాజు రాధాకృష్ణ

4) భద్రిరాజు కృష్ణమూర్తి

83. “తెలుగులో అనేక ఆధునిక ప్రక్రియలకు ఆద్యుడు.
అభినవాంధ్రకు ఆయన ఆద్య బ్రహ్మ”. – అని ఆరుద్ర వీరిని కొనియాడాడు.

1) దేవరకొండ బాలగంగాధర తిలక్

2) కందుకూరి వీరేశలింగం

3) తల్లా వజ్ఝల పతంజలిశాస్త్రి

4) ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

84. గడియారం వేంకటశేషశాస్త్రిగారి బిరుదులు

1) చతురసాహిత్యలక్షణచక్రవర్తి, కవిబ్రహ్మ

2) ప్రతివాది మదగజ పంచానన, మహాకవి

3) కవిసింహ, కవితావతంస

4) ఆధునిక వేమన, నవకవితా సూరన

85. "సుహృల్లేఖ, రత్నావళి" గ్రంథాలను రచించిన బౌద్ధమతాచార్యుడు.

1) అశ్వఘోషుడు

2) హుయాన్‌త్సాంగ్

3) ఆర్యదేవుడు

4) నాగార్జునుడు

86. "ఈనాడు సాహిత్య మంటే కులం, మతం, వర్గం, ముఠా" అని ధైర్యంగా మాటను కలం ద్వారా గళం ద్వారా వెలిబుచ్చినది.

1) బోయి భీమన్న

2) ముద్దు కృష్ణ

3) కొలకలూరి ఇనాక్

4) అజంతా

87. "శ్రీ వేంకటాచలమాహాత్మ్యం" రాసిన కవయిత్రి

1) పసుపులేటి రంగాజమ్మ

2) ముద్దుపళని

3) తరిగొండ వెంగమాంబ

4) మొల్ల

88. విజయనగర ప్రౌఢదేవరాయల ఆస్థానంలో గౌడ డిండిమ భట్టును ఓడించి కనకాభిషేకాన్ని పొందిన కవిసార్వభౌముడు.

1) పోతన

2) శ్రీనాధుడు

3) తిక్కన

4) రఘునాధకవి

89. “మీసరగండ విశ్వరూపాచారి” గారి కలం పేరు.

1) ఎల్లోరా

2) ద్వా.నా.శా.

3) మో

4) విద్వాన్ విశ్వం

90. తెలుగులో మొదటి జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత

1) విశ్వనాధ సత్యనారాయణ

2) సింగిరెడ్డి నారాయణరెడ్డి

3) రావూరి భరద్వాజ

4) కాళోజి నారాయణరావు

91. దేశమును ప్రేమించుమన్న
మంచి అన్నది పెంచుమన్నా” గేయం రాసినది.

1) బసవరాజు అప్పారావు

2) నండూరి సుబ్బారావు

3) గురజాడ అప్పారావు

4) గుడిపాటి వెంకటాచలం

92. “గూడుకోసం గువ్వలు” కథను రచించినది.

1) పులికంటి కృష్ణారెడ్డి

2) ఇంద్రగంటి శ్రీకాంత శర్మ

3) కోడూరి శ్రీరామ మూర్తి

4) వేలూరి శివరామశాస్త్రి

93. తెలుగులో మొదటి దృష్టాంత శతకం

1) దాశరథీ శతకం

2) భాస్కర శతకం

3) సుమతీ శతకం

4) సుభాషిత త్రిశతి

94. ఎఱ్ఱన తన భారతాన్ని వీరికి అంకిత మిచ్చాడు.

1) పెదకోమటి వేమారెడ్డి

2) అహోబిల నృసింహస్వామి

3) శ్రీశైల మల్లికార్జునుడు

4) రాజరాజ నరేంద్రుడు

95. "మా కొద్దీ తెల్ల దొరతనమూ. దేవ" అని ఆంగ్లేయుల అరాచకాలను ఎండగట్టినది.

1) జంధ్యాల పాపయ్యశాస్త్రి

2) చిలకమర్తి లక్ష్మీ నరసింహం

3) శ్రీరంగం నారాయణబాబు

4) గరిమెళ్ళ సత్యనారాయణ

96. కింది వాటిలో గుంటూరు శేషేంద్ర శర్మ రచన

1) విశ్వకథావీధి

2) హిమబిందు

3) కవిసేన మేనిఫెస్టో

4) మౌనశంఖం

97. "రాజు మరణించె నొక తార రాలిపోయె
కవియు మరణించె నొక తార గగనమెక్కె". – ఈ పద్య పాదాలు గల జాషువా రచన

1) పిరదౌసి

2) ముత్యాలసరాలు

3) క్రీస్తుచరిత్ర

4) కృషీవలుడు

98. 'కారా మాష్టారు'గా ప్రసిద్ధుడైన కథకుడు

1) కాగడాల రామరాజు

2) కాళీపట్నం రామారావు

3) కాశిం రసూల్

4) కామంచి రామ సుబ్బారావు

99. "గయో పాఖ్యానం" నాటకరచయిత

1) వేదం వేంకటరాయశాస్త్రి

2) చిలకమర్తి లక్ష్మీనరసింహం

3) శిష్టారామకృష్ణశాస్త్రి

4) కాళ్ళకూరి నారాయణరావు

100. "ప్రతి కొక్కటున్న పదివేల సైన్యంబు" అన్నది.

1) నార్ల వేంకటేశ్వరరావు

2) నామిని సుబ్రహ్మణ్యం నాయుడు

3) షోయా బుల్లాఖాన్

4) నండూరి రామమోహనరావు